RNI NO.TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 147 ఆదివారం మార్చి 23 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# కలెక్టర్ కు వినతి

## లారీ ఓనర్స్ అసోసియేషన్ సమస్యలపై

**-సూర్యాపేట జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నంద లాల్ ను కలిసిన హుజూర్ నగర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు**

**-లారీ అసోసియేషన్ సమస్యలపై వివరించి వాటిని పరిష్కరించాలి**



మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్: హుజూర్ నగర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిని సంఘు ప్రతినిధులు కలిసి లారీ అసోసియేషన్ సమస్యలని వివరించి వాటిని పరిష్కరించాలని కోరడం జరిగింది సంఘు ప్రతినిధులు హుజూర్ నగర్ లారీ ఓనర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. ఇంద్ర రెడ్డి , ఉపాధ్యక్షులు ఆర్. శ్రీనివాస్ కె .సత్యనారాయణ పాల్గొన్నారు.

# క్రీడాకారునికి

## ఆర్థిక సాయం

**-కాంపాటి గోపికి ఓపెన్ ఐస్ సొసైటీ 5000 రూపాయలు ఆర్థిక సహాయం**

**-రాష్ట్ర ,జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొని ప్రతిభ**

**-అథ్లెటిక్స్ పోటీలో 400 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం**

**-దాతలు అతని ప్రతిభను గుర్తించి ఆర్థికంగా ఆదుకోవాలి**



హుజూర్ నగర్//మన ప్రజాప్రతినిధి:హుజూర్ నగర్ మండలం బూరుగడ్డ గ్రామానికి చెందిన కాంపాటి. గోపికి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఓపెన్ ఐస్ సొసైటీ సభ్యులు ఈరోజు అందజేశారు.... గోపి రాష్ట్ర , జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొని ప్రతిభ చూపడం జరిగింది. గత సంవత్సరం డిసెంబర్ నెలలో సూర్యాపేటలో జరిగిన అథ్లెటిక్స్ పోటీలో 400 మీటర్ల పరువు పందెంలో మొదటి స్థానంలో నిలిచిపతకం,మహాత్మ గాంధీ యూనివర్సిటీలో జరిగిన నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీ లో ట్రిపుల్ జంప్ విభాగంలో కాంస్య పతకం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన పోటీలలో ప్రతిభను కనబరిచాడు...గోపి ప్రాథమిక విద్య బూరుగడ్డలో , హైస్కూల్ విద్య కరక్కాయల గూడెం లో పూర్తి చేశాడు. ప్రస్తుతం కోదాడ కేఆర్ ఆర్ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు అథ్లెటిక్స్ కోసం హార్డిల్స్ మరియు స్పోర్ట్స్ షూస్ కావాలని సొసైటీని ఆశ్రయించడంతో తమవంతుగా ఆర్థిక సహాయం అందజేసినట్లు సొసైటీ ప్రధాన కార్యదర్శి సులువ. శ్రీను తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సులువ చంద్రశేఖర్ (చందు), కొడిమెల లక్ష్మణ్,వల్లపుదాసు కృష్ణ, కలాం సంపత్ కుమార్, పిల్లి శివ శంకర్, దగ్గుపాటి రమేష్, ఎలక శివ, పగిడి నాగేంద్రబాబు పాల్గొన్నారు.

# జర్నలిస్టు సంఘాల డిమాండ్

**-జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి**

**-జర్నలిస్ట్ సంఘాల డిమాండ్**

**-ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేసి ఆర్డిఓ శ్రీనివాసులుకు వినతి పత్రం**

**-జర్నలిస్ట్ కాంపాటి సందీప్ పై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని జర్నలిస్టుల డిమాండ్**



మనప్రజాప్రతినిధి//మఠంపల్లి:సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలో జర్నలిస్ట్ కాంపాటి సందీప్ పై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు దొంతగాని రాజా రమేష్, ,టి యు డబ్ల్యూ జే హెచ్ 143 యునియన్ నియోజక వర్గ అధ్యక్షులు త్రిపురం రమేష్ రెడ్డి, ఆత్కూరి వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం హుజూర్నగర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేసి ఆర్డిఓ శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. హుజూర్నగర్ నియోజకవర్గ రాజ్ న్యూస్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ కంపాటి సందీప్ పై మఠంపల్లి తహసిల్దార్ అక్రమంగా కేసు పెట్టారని ఈ విషయంపై కలెక్టర్ బహిరంగ విచారణ చేయాలని డిమాండ్ చేశారు. మఠంపల్లి తాహసిల్దార్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తులతో మండలంలోని భూముల వివరాలను స్కాన్ చేయించి అక్రమాలకు పాల్పడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు విధి నిర్వహణలో భాగంగా వీడియోలు తీసిన కంపాటి సందీప్ పై తాహసిల్దార్ అక్రమ కేసు పెట్టారని ఆరోపించారు. ప్రైవేట్ వ్యక్తులు రెవెన్యూ కార్యాలయంలో ఎలా స్కాన్ చేస్తారని ప్రశ్నించారు. ఆ సమయంలో తాహసిల్దార్ లేకున్నా తాను అక్కడే ఉన్నానని చెబుతూ తన విధులకు ఆటంకం కలిగించారని ఆరోపిస్తూ కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు.జిల్లా కలెక్టర్ ఈ విషయంపై బహిరంగంగా విచారణ చేయాలని కోరారు. అక్రమ కేసును వెంటనే తొలగించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పిల్లలమర్రి శ్రీనివాస్ జానీ పాషా, దేనుమకొండ శేషం రాజు,నాగుల్ మీరా,పాలేల్లి నరేష్,యరబోలు వెంకట్ రెడ్డి, రమేష్,తండు వెంకన్న,తండు నరేష్, లక్ష్మణ్, దొంతగాని రమేష్,రుద్రపంగు శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీలు తుంగలోకి

## కాంగ్రెస్ ప్రభుత్వం

**-కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి**

**-బీజేపీ పట్టణ అధ్యక్షులు కొనతం నాగిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్**

**-ఇందిరమ్మ ఇల్లు,మహిళలకు 2500,తులం బంగారంఎక్కడ**

**-స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్తారు**



నేరేడుచర్ల//మన ప్రజాప్రతినిధి:కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని బీజేపీ పట్టణ అధ్యక్షులు కొనతం నాగిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు పూర్తవుతున్నా ఇంకా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.అలాగే రాష్ట్రంలో ఇప్పటికీ మంత్రివర్గ విస్తరణ చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. రాష్ట్రంలో రేషన్ కార్డులు ఇస్తామని,ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని,మహిళలకు 2500 ఇస్తామని,తులం బంగారం ఇస్తామని అమలు చెయ్యలేని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్తారని,తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని త్వరలోనే ప్రజలు అధికారంలో లేకుండా చేస్తారన్నారు.రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

# సిఐటీయు అనుబంధం నాయకుల అక్రమ అరెస్ట్



**-కార్మికుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ నిరసన,రాస్తారోకో**
**-అసంఘటిత కార్మికులు భవన నిర్మాణం, హమాలీ,ట్రాన్స్ పోర్ట్,బీడీ సిఐటీయు తీవ్రంగా ఖండించారు**
**-క్లైములకు నిధులు వెంటనే విడుదల చేయాలలి**
**-పభుత్వం కార్మికుల కష్టాలను గుర్తించి సమస్యలు పరిష్కరించాలి**

నేరేడుచర్ల//మనప్రజాప్రతినిధి:నేరేడుచర్ల ప్రధాన కూడలిలో శనివారం భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటీయు అనుబంధం) ఆధ్వర్యంలో అసంఘటిత నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ నిరసనగా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటీయు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి,భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ సత్తార్ లు మాట్లాడుతూ...అసంఘటిత కార్మికులు భవన నిర్మాణం, హమాలీ,ట్రాన్స్ పోర్ట్,బీడీ తదితర రంగాల కార్మికులకు సామాజిక భద్రత చట్టం,వెల్ఫేర్ బోర్డు సంక్షేమ పథకాల అమలు,కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ లో జరిగే మహా ధర్నాకు బయలుదేరిన కార్మికులను అక్రమంగా అరెస్టు చేసిన సిఐటీయు తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. వెల్ఫేర్ బోర్డులోని నిధులను కార్మికులకే ఖర్చు చేయాలని, పెండింగ్ లో ఉన్న క్లైములకు నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. ఎన్ని అక్రమ అరెస్టులు చేసిన కార్మికుల సమస్యలు పరిష్కరించేంతవరకు ఉద్యమాలు ఆగమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల కష్టాలను గుర్తించి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల భవన నిర్మాణ సంఘం కోశాధికారి గుంజ రవీందర్, సైదా,సత్యం రామారావు,నరేష్, కొండలు,శివ,శ్రీను, నరసింహ, తదితర భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# అత్యాచారం చేసిన నిందితుడికి రిమాండ్



**-పరారీలో ఉన్న ముద్దాయి లచ్చిమల్ల హరీష్ రిమాండ్**
**-అఘాత్యాలకి పాల్పడి బ్లాక్ మెయిలింగ్ చేసి అత్యాచారరం**
**-స్నేహం అనే ముసుగులో**

మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్:హుజూర్ నగర్ పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ప్రమోద్ కుమార్, హరీష్ అనే యువకులు స్నేహం అనే ముసుగులో లోబర్చుకుని తనపై అఘాత్యాలకి పాల్పడి తనను బ్లాక్ మెయిలింగ్ చేసి అత్యాచారానికి పాల్పడినట్లు ఓ యువతి హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ లో బుధవారం ఫిర్యాదు చేసింది. ఈ మేరకు నిందితులపైన అత్యాచారం కేసు నమోదు చేసిన పోలీసులు శుక్రవారం ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండుకు పంపారు. కాగా బాదితురాలిపై అత్యాచారం, కిడ్నాప్, గాయపర్చిన, వేదించి,నిర్భందించిన కేసులో పరారీలో ఉన్న మూడో వ్యక్తి (ఏబి2) లచ్చిమల్ల హరీష్ ను శనివారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు తెలిపారు

# చల్ల శ్రీ లతరెడ్డి సమక్షంలో బీజెపిలోభారీగాచేరికలు



**-సూర్యాపేట జిల్లా బీజేపీ అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి ఆధ్వర్యంలో బారి చేరికలు...**
**-దేశాన్ని ప్రగతి పథంపై పరుగులు పెట్టిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలన, సద్ధాంతాలు నచ్చి -జెపిలో చేరికలు**
**-60 కుటుంబాలకు పైగా పలు పార్టీల నుండి చేరిక**

మనప్రజాప్రతినిధి//హుజుర్ నగర్: దేశాన్ని ప్రగతి పథంపై పరుగులు పెట్టిస్తున్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడీ పాలన, బిజెపి సిద్ధాంతాలు నచ్చి హుజుర్నగర్ నియోజకవర్గం, గరిడేపల్లి మండలం, రాయినిగూడెం గ్రామం నుండి కా%శీ%పాటి రాజు, కంపాటి లీల, కడప చంద్రకళ, సైదులు, రాములు, రామచంద్రయ్య, సుశీల, బాలు, అరుణ్ కుమార్, సంపత్, సంతోష్, మహేష్, సునీత సుమారు 60 కుటుంబాల నుండి వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు భారతీయ జనతా పార్టీలోకి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరడం జరిగింది ఇటి కార్యక్రమంలో గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు, బిజెపి నాయకులు పోకల వెంకటేశ్వర్లు, జెనెగల శ్రీనివాసు, చిత్తలూరు సోమయ్య, సుందర రమేష్, సాగర్ రెడ్డి, మన్నెం మట్టారెడ్డి, మలిగంటి శ్రీను, రాధాకృష్ణ, గంగాధర్, బుడిగ వెంకన్న, జనార్ధన్ రెడ్డి, తాళ్ల నరేష్, నర్సింగ్ వినయ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేదా సొల్యూషన్ ఆధ్వర్యంలో కంప్యూటర్ శిక్షణ

**వేదాస్ సొల్యూషన్, పస్ట్ ఫ్లోర్, మోర్ సూపర్ మార్కెట్ బ్యాక్ సైడ్ బిల్డింగ్, బిఎంఆర్ డిగ్రీ కాలేజ్ , హైదరాబాద్ రోడ్, సిద్దిపేట, తెలంగాణ.**



మనప్రజాప్రతినిధి//సిద్ది పేటజిల్లా:సిద్దిపేట జిల్లా లో పదవ తరగతి, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, ఎంటెక్ ఇలా పై చదువులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు మన వేదాస్ సొల్యూషన్ ఆధ్వర్యంలో కంప్యూటర్ శిక్షణ నిర్వహించడం జరుగుతుంది. బయట కంప్యూటర్ శిక్షణ కంటే వేదాస్ సొల్యూషన్ లో ఎమ్ ఎస్ ఆఫీసు 499, ట్యాలి కోర్సు 999 రూపాయలకే మంచి అవకాశం కల్పిస్తున్నారు. అదే కాకుండా శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. ఐటీ, నాన్ ఐటీ, మెడికల్ కోడింగ్, ఇలా ఇతర రంగాలలో మన వేదాస్ సొల్యూషన్ వారు మంచి ఉద్యోగ అవకాశలను కల్పిస్తున్నారు. ఇట్టి కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోగలరు. అడ్రస్: వేదాస్ సొల్యూషన్, పస్ట్ ఫ్లోర్, మోర్ సూపర్ మార్కెట్ బ్యాక్ సైడ్ బిల్డింగ్, బీ ఎం ఆర్ డిగ్రీ కాలేజ్ లేన్, హైదరాబాద్ రోడ్, సిద్దిపేట, తెలంగాణ.మొబైల్: 91-8567812343

